నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




## కర్నూలు | నంద్యాల
శనివారం | 19 అక్టోబరు 2024 | పేజీలు 8

# మద్యం దుకాణం ఆక్రమణకు కుట్రలు

- దౌర్జన్యంగా తాళాలు వేసి మూసివేత
- టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు రూరల్ మండలంలో నూతనంగాప్రారంభించిన మద్యం దుకాణాన్ని ఆక్రమించేందుకు కోడు మూరు టిడిపి ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి కుట్రలు చేయడం తగదని టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో శుక్రవారం మద్యం దుకాణం యజమానులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పా టుచేశారు. ఈ సందర్భంగా నాగరా జు యాదవ్ మాట్లాడుతూ ఈ నెలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన మద్యం పాలసీ ప్రకారంగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణాలు నిర్వహణకు దాదాపుగా 40మంది కలిసి టెండర్ వేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా తమకు కర్నూలు రూరల్ పరిధిలో ఒక దుకాణం లక్కీ డిప్ ద్వారా దక్కిందని చెప్పారు. తను కూడా టిడిపి పార్టీలోనే నగర అధ్యక్షులుగా కొనసాగుతున్నాను. కాని ఒకే పార్టీ లో ఉంటూనే విష్ణువర్ధన్ రెడ్డి షాప్ అక్రమణ కోసం దౌర్జన్యం చేయడం ఆయన దుర్మార్గానికి నిదర్శనం అని మండిపడ్డారు. గూడూరు మండలం కన్వీనర్ ఎల్.సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల పంపిణిలో తనకు ఎపిలోనే 10వస్థానం దక్కిందన్నారు. తనతో పాటుగా మరికొంత

మిగతా 2లో

### అకాల వర్షాలతో
# తీవ్రంగా నష్టపోయిన రైతులు

- పొంగిపొర్లిన వాగులు
- పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు
- కోవెలకుంట్ల మండలంలో 19.2 మి.మీ, సంజామల మండలంలో 18.2 మి.మీ, కొలిమిగుండ్ల మండలంలో 10.2 మి.మీ వర్షపాతం నమోదు
- గత ఏడాది వర్షాలు లేక పంటలు నష్టం
- ఈ ఏడాది వర్షాలు ఎక్కువ పడడంతో పంటలు నష్టం
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతన్నలు

2లో


పంటల్లో చేరిన వర్షపు నీరు


ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ

- నంద్యాల డిఈఓ కార్యాలయంలో అక్రమ వసూళ్ళ దందా
- గతంలో రూ.30వేలు..నేడు రూ.లక్ష
- ఆన్‌లైన్-ఆఫ్‌లైన్ రెండు పంథాలు
- చేతులు తడిపితే సరి..లేకపోతే కొర్రిలు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** విద్యార్థులకు విద్యాభ్యాసాన్ని అందించే విద్యా సంస్థల పర్మిషన్లు, రెన్యువల్స్ కు అక్రమ వసూళ్ళు పెనుభారంగా పరిగణిస్తున్నాయి. నంద్యాల జిల్లా డిఇఓ కార్యాలయం కేంద్రంగా అక్రమ వసూళ్ళ దందా సాగుతుంది. గతంలో రూ. 30 వేలు వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. లక్ష కొడితేనే పర్మిషన్లు, రెన్యువల్స్‌లు పొందుతున్నారు. ఆన్‌లైన్‌లో సాగాల్సిన పర్మిషన్లు రెన్యువల్స్ ఆఫ్‌లైన్‌లో కూడా సాగిస్తూ నూతన పంథాకు తెరలేపారు. చేతులు తడిపితే సరే సరి లేకపోతే కొర్రిలతో

మిగతా 2లో

## రూ.లక్ష కొట్టు..
# రెన్యూవల్ పట్టు


జిల్లా విద్యాశాఖ కార్యాలయం

- సేవల పై మున్సిపల్ పంజా
- ఆయుష్ యోగా కేంద్రం పై మతం రంగు
- ప్రభుత్వ నిధుల నిర్మాణాలకు అక్రమ నిర్మాణాల ముద్ర
- మంత్రి ఫరూక్ పై కుట్రకు పన్నాగం
- అభివృద్ధి ముసుగులో నిర్మాణాల తొలగింపుకు వ్యూహం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించి ఆ విజయం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఆస్వాదిస్తున్నాయి. నంద్యాల జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీలోని కొన్ని శ్రేణులకు అధికారంలో ఉన్నా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అసలు నంద్యాలలో

మిగతా 2లో

# నంద్యాలలో ఏం జరుగుతుంది..!


నంద్యాల మున్సిపాలిటీ


ఆయుష్ యోగా కేంద్రంలో యోగా చేస్తున్న సభ్యులు


పిరమిడ్ ధ్యాన కేంద్రం

# ఉమ్మడి జిల్లాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు..

- ఇద్దరు నిందితులు పరారీ..
- 43 తులాల బంగారు నగలు , 279.7 తులాల వెండి స్వాధీనం..
- నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనలు
- వివరాలు వెల్లడించిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** కర్నూల్ పట్టణంలో నంద్యాల పట్టణంలో గత2 సం,,లుగా తాళం వేసిన ఇళ్ళను టార్గెట్ చేస్తూ.. ఇళ్ళలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు పట్టణంలోని డిఎస్పీ

మిగతా 2లో


నిందితుడి అరెస్టును చూపిస్తున్న పోలీసులు

### వెల్దుర్తి సమీపంలో
# పులి సంచారం


2లో
పులి సంచరించిన అడుగుల దృశ్యం

## ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి చూపకపోతే చర్యలు తప్పవు

- వంద రోజుల్లో నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి
- ఉపాధి హామీ పని దినాల కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

సూర్య శనివారం | 19 అక్టోబరు 2024

## ఉమ్మడి జిల్లాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు..

(మొదటి పేజి తరువాయి)

కార్యాలయంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.డిఎస్పీ తెలిపిన వివరాల మేరకు..కర్నూల్ పట్టణంలో నంద్యాల పట్టణంలో గత 2 సం.లుగా తాళం వేసిన ఇళ్ళను టార్గెట్ చేస్తూ.. ఇళ్ళలో చోరీలకు పాల్పడుతున్న నిందితుడు షేక్ అబ్దుల్ రహీమాన్ కల్లూరులోని పందిపాడు శివారులో ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉన్నాడన్న సమాచారం మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు తాలుకా సిఐ.ఎం.శ్రీధర్, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై. జె. మన్మధ విజయ్, నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి, మరియు సిబ్బంది శ్రీనివాసులు, కృష్ణ,నాగేశ్వర రావు, తులసి,ఖాద్రి, కిరణ్, ఎల్ల శివుడు స్పెషల్ టీంగా ఏర్పడి గురువారం దాడులు నిర్వహించి చాకచక్యంగా షేక్.అబ్దుల్ రహీమాన్ ను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం తదుపరి విచారణ నిమిత్తం తాలుకా పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారని తెలిపారు.విచారణలో భాగంగా షేక్ అబ్దుల్ రహీమాన్ (అల్తాఫ్) తను చేసిన దొంగతనాలను ఒప్పుకొని దొంగలించిన 43 తులాలు బంగారు నగలు మరియు 279.7 తులాలు వెండిని తన ఇంటిలో దాచిపెట్టానని చెప్పాడు.ఆతను ఇచ్చిన సమాచారం మేరకు అతని ఇంటిలో సోదాలు నిర్వహించి దొంగలించిన 43 తులాలు బంగారు నగలు మరియు 279.7 తులాలు వెండిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.అనంతరం అతనిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.నిందితుడు అల్తాఫ్ కల్లూరులోని ఫరూక్ నగర్‌లో నివాసముంటూ ..కర్నూల్‌లో పెయింటింగ్ పని చేస్తుండేవాడని,ఇతను ఇంకా ఇద్దరు దొంగలతో కలిసి రాత్రిళ్ళు టౌన్‌లో తిరుగుతూ, తాళము వేసిన ఇళ్లను గుర్తిస్తూ, వాటిల్లో దొంగతనాలకు పాల్పడేవారని ఒప్పుకున్నాడని, ముద్దాయి మరియు ఇంకా ఇద్దరు కలిసి కర్నూలు పట్టణంలోని 3 టౌన్, 4 టౌన్, కర్నూలు తాలూకా మరియు నంద్యాల 2 టౌన్, నంద్యాల తాలూకా పరిధిలలో 36 కేసులలో దొంగతనాలకు పాల్పడ్డామని తెలిపాడని,36 కేసుల్లో 43 తులాలు బంగారు నగలు మరియు 279.7 తులాలు వెండిని దోచుకున్నట్లు విచారణలో నిందితుడు తెలిపాడని డిఎస్పీ వెల్లడించారు.జరిపిన దాడుల్లో నిందితుడు అల్తాఫ్‌ను అరెస్టు చేయగా ఇతనితో పాటు దొంగతనాలకు పాల్పడిన మిగితా ఇద్దరు నిందితులు పరారీలు ఉన్నారని , వారిని త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని డిఎస్పీ తెలిపారు.ముద్దాయిని గుర్తించి చాకచాక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసిన స్పెషల్ పార్టీ సభ్యులను, ఆ కేసులలో దర్యాప్తు చేసిన మూడవ పట్టణ సిఐమురళీధర్ రెడ్డి, నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్‌లను కర్నూల్ ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రత్యేకంగా అభినందించారని, అభినందిస్తూ, మిగతా పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన చేధించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారన్నారు.

## ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి చూపకపోతే చర్యలు తప్పవు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి చూపకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి హౌసింగ్, ఉపాధి హామీ, పీజీఆర్ఎస్ అంశాలపై స్పెషలాఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుఊత ఇళ్ల నిర్మాణాల పురోగతిలో వెనుకబడి ఉన్నామని, పురోగతి చూపకపోతే చర్యలు తప్పవన్నారు. హౌసింగ్ విషయంలో ఫోకస్‌గా, కో-ఆర్డినేషన్‌తో వెళితే తప్ప పురోగతి సాధించ లేరని పేర్కొన్నారు. 100రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతి పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండాలన్నారు. లేకపోతే సహించేది లేదన్నారు. పల్లె పండుగకు సంబంధించి సీసీరోడ్లు, బీటీ రోడ్లు, గోకులంలు నిర్మాణ పనులకు మంజూరు చేశామని, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలతో సమీక్ష నిర్వహించుకొని జనవరిలోపు పనులను పూర్తిచేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో చిరంజీవి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, హౌసింగ్ పీడీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## వెల్దుర్తి సమీపంలో పులి సంచారం

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన సుబ్బయ్య తాత దేవాలయానికి వెళ్లే మార్గంలోని పొలాలలో శుక్రవారం పులి సంచరించిన జాడలు కనిపించాయి. గురువారం సుబ్బయ్య తాత సమీపంలోని పొలాలలో పనిచేస్తున్న ఓరైతుకు పులి జింకను వెంబడి స్తున్నట్లుగా గుర్తించాడు. దీంతో భయభ్రాంతులకు గురైన అతను హుటాహుటిన వెల్దుర్తికి చేరుకున్నా డు. పులి సంచరించిన జాడలు చూసిన రైతులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాల ని తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఎంతవరకు స్పందించారు వారి నుండి సమాచారం అందాల్సి ఉంది.

## అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గత మూడు రోజులుగా తుఫాను వల్ల ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతతుంది. వంకలు, వాగులు పొంగిపొర్లి ప్రవహిస్తుండటంతో మిరప, జొన్న, పొగాకు, పత్తి పంటల్లో వర్షపు నీరు అధిక శాతంలో నిల్వ ఉండి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. కుందూ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరివాహక ప్రాంతాల్లో పంటలు పూర్తిగా నీట మునిగాయి. అలాగే కుందర వాగు, ముచ్చుమ్మకుంట వాగు పొంగిపొర్లడంతో పలు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల మండలంలో 19.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా సంజామల మండలంలో 18.2 మి.మీ, కొలిమిగుండ్ల మండలంలో 10.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఆయా మండలాల వ్యవసాయ అధికారులు తెలిపారు. దీంతో అధిక వర్షాల వల్ల ఇప్పటికే శనగ విత్తనాల కోసం రసాయనిక ఎరువులు విత్తిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక వర్షాలు రైతులకు తీవ్ర నష్టం మిగల్చడంతో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. రబీ సీజన్ ప్రారంభం కావడంతో వివిధ పంటలు సాగు చేసేందుకు రైతులకు ఈ వర్షం తీవ్ర అంతరాయంగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాలు లేక తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఈ ఏడాది అధిక వర్షాలతో నష్టం వాటిల్లిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అధిక శాతం వర్షపాతం నమోదు కావడంతో ఈ ఏడాది రైతులు నిలువునా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా యంత్రాంగం నష్టపోయిన రైతులను గుర్తించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు అధికారులను కోరుతున్నారు.

## రూ. లక్ష కొట్టు .. రెన్యూవల్ పట్టు

(మొదటి పేజి తరువాయి)

ఫైళ్ళను తిరిగి పంపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కొలుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయం అక్రమ వసూళ్ళతో కుదేలైపోతున్నారు. పాఠశాల ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం అనుమతి తప్పని సరి అవుతుంది. ఇప్పటికే ఏర్పాటైన పాఠశాలలకు గుర్తింపు ఇవ్వాలన్నా, ఇచ్చిన గుర్తింపు రెన్యువల్ చేయాలన్నా డిఇఓ కార్యాలయంలో చేతుల నిండా తడపాల్సి వస్తుంది. డిఇఓ కార్యాలయం కేంద్రంగానే ఆయా పాఠశాల ల యాజమాన్యాలతో చర్చలు సాగుతున్నాయి. అక్రమ వసూళ్ళు మూడింతలు పెరగడంతో యాజమాన్యాలు నోరెళ్ళబెడుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో పర్మిషన్‌కు రూ. లక్ష, గుర్తింపుకు మరో రూ. లక్ష, రెన్యువల్‌కు ఇంకొక్క రూ. లక్ష ఇచ్చుకోవాల్సి వస్తుండటంతో యాజమాన్యాలు తలలు పట్టుకుంటున్నాయి. జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం సాక్షిగా సాగుతున్న అక్రమ వసూళ్ళ దందాపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. నంద్యాల జిల్లా కేంద్రం విద్యా సంస్థలకు నిలయంగా పేరొందిందిం. ఎల్‌కెజి నుంచి వైద్య వృత్తి వరకు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. సాంకేతిక విద్యలో ఐటిఐ కళాశాలలు మొదలుకొని డిప్లమా, ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు సంబంధించి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విద్య పాఠశాలలు ఏర్పాటు చేయాలంటే జిల్లా విద్యాశాఖ అనుమతి తీసుకోవాలి. నంద్యాల జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 169, ప్రాథమికోన్నత పాఠశాలల 177, ఉన్నత విద్య పాఠశాలలు 197 ఉన్నాయి. గత టీడీపీ ప్రభుత్వం హాయాంలో రెన్యువల్‌కు పది సంవత్సరాల కాల పరిమితి ఉండింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ కాల పరిమితిని మూడు సంవత్సరాలకు కుదించింది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించడంతో 8 సంవత్సరాల కాల పరిమితిని నిర్ణయించింది. జిల్లాలో పాఠశాలలను ఏర్పాటు చేయాలంటే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి. రెన్యువల్‌కు, గుర్తింపుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి. నంద్యాల జిల్లాలో ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్ లైన్ వ్యవస్థ కొనసాగుతుంది. ప్రతి ఏడాది పదుల సంఖ్యలో ప్రతి నెల రెన్యువల్‌కు, గుర్తింపుకు ధరఖాస్తులు చేసుకుంటారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయం కేంద్రంగా ప్రతి అంశానికి రూ. లక్ష నిర్ణయించారు. గతంలో రూ. 30 వేలు చెల్లించేవారమని పాఠశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. అందులో కార్యాలయంలో పని చేసే ఉద్యోగులకు రూ. 15 వేలు, ఉన్నతాధికారులకు రూ.15 వేల చొప్పున అందించేవారమని పేర్లు చెప్పేందుకు ఇష్టపడని యజమాని ఒకరు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మొత్తంతోపాటు రూ. లక్ష చెల్లిస్తేనే ధరఖాస్తులకు మోక్షం లభిస్తుంది. గత కొద్ది నెలల నుంచి వచ్చిన ధరఖాస్తులకు కొర్రిలను వేసి వెనక్కి పంపుతున్నారు. యాజమాన్యాలను కార్యాలయం వద్దకు రప్పించుకునేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కార్యాలయం వద్దకు వచ్చిన యాజమాన్యాలతో కార్యాలయం కేంద్రంగానే చర్చలు జరుపుతున్నారు. అనుకున్న మొత్తాన్ని చెల్లిస్తే ప్రతి అంశానికి అనుమతుల ధరఖాస్తులు చకచక కదులుతున్నాయి. చేతులు తడపకపోతే తమ మేదస్సుకు పదును పెట్టి కొర్రిలను బహుమానంగా యాజమాన్యాలకు అందిస్తున్నారు. చెయ్యి తడిపితే క్షణాల్లో ఫైళ్ళకు రెక్కలు తొడుగుతున్నారు. ఇదే కొనసాగితే విద్యాశాఖ మంత్రిని కలసి నంద్యాల జిల్లా కేంద్రంలో సాగుతున్న అక్రమ వసూళ్ళపై ఫిర్యాదు చేసేందుకు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల అసోసియేషన్ సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.



డిఇఓ సుధాకర్‌రెడ్డి

**డిఇఓ సుధాకర్‌రెడ్డి వివరణ :** విద్యాశాఖ కార్యాలయంలో సాగుతున్న అక్రమ వసూళ్ళ దందాను మేజర్‌న్యూస్ విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళింది. ఆయన మాట్లాడుతూ ఆరోపణలు అవాస్తవం. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటే 4 వారాల్లోనే అనుమతి లభిస్తుంది. లేని పక్షంలో డీమ్‌డు అనుమతులు వచ్చేస్తాయి. అక్రమ వసూళ్ళకు ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవు. బాధిత యజమాన్యాలు ఉంటే తనను సంప్రదించాలి.

## మద్యం దుకాణం ఆక్రమణకు కుట్రలు

(మొదటి పేజి తరువాయి)

మంది కలిసి రూ. 80లక్షలు ఖర్చు పెట్టుకొని ఒకే ఒక్క షాప్‌ను సుభాష్ అనే వ్యక్తి ద్వారా దక్కించుకున్నామని అన్నారు.అయితే ఆ షాప్ ను కూడా విష్ణువర్ధన్ రెడ్డి తమను బెదిరింపులకు గురిచేస్తూ దౌర్జన్యానికి పాల్పడం జరుగుతుందన్నారు.నేడు కొంతమంది గుండాలను షాప్ వద్దకు పంపి బలవంతంగా సిబ్బంది బెదిరించి, తాళాలు వేసుకోనివెళ్లడం సమంజసం కాదన్నారు.ఈ విషయాన్నీ పార్టీ అధిష్టానం, జిల్లా ఎస్పీలకు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో షాప్ యజమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఏం జరుగుతుంది.. !

(మొదటి పేజి తరువాయి)

ఏం జరుగుతుందన్నదానిపై జిల్లాలో చర్చ సాగుతుంది. నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఫరూక్ న్యాయ, మైనార్టీ శాఖ మంత్రిగా ఉన్నారు. సాధారణ బదిలీల్లో ఆయన సిఫారస్ చేసిన లేఖలు పూర్తి స్థాయిలో ఫలితాన్ని ఇవ్వ లేదు. గత ప్రభుత్వ హాయాంలో వైసీపీని అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు తీవ్రంగా కృషి చేసిన అధికారులు తెలుగుదేశం ప్రభుత్వంలో కొనసాగుతున్నారు. ఆయా అధికారులను బదిలీ చేయాలని టీడీపీ శ్రేణులు బలంగా కోరుతున్నా ఫలితాన్ని ఇవ్వడం లేదు. తాజాగా ఆయుష్ యోగా కేంద్రంపై మతం రంగును మున్సిపాలిటి పులమడం తీవ్ర దుమారాన్ని రేపుతుంది. ఆయుష్ యోగాలో యోగాతోపాటు రక్తదానం, కంటి ఆపరేషన్లు, అన్నదానాలు నిర్వహిస్తున్నారు. అభివృద్ధి ముసుగులో ఆయుష్ యోగా కేంద్రంతోపాటు పిరమిడ్ కేంద్రం నిర్మాణాలను తొలగించేందుకు భారీ కుట్రకు తెర లేపారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన నిర్మాణాలకు మున్సిపాలిటి అక్రమ ముద్రను వేసిను వేసింది. గత ఎన్నికల్లో ఫరూక్ విజయానికి బలిజ, ఆర్యవైశ్యులు కృషి చేశారు. ఆయుష్ యోగా పిరమిడ్ కేంద్రాలను ఆర్యవైశ్యులు పర్యవేక్షిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీన్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే అభివృద్ధి చెందిన పార్కులను మరింత అభివృద్ధి చేసేందుకు నిధులను కేటాయించింది. అందులో భాగంగా నంద్యాలలో మున్సిపల్ పార్కును ఆ జాబితాలో మున్సిపల్ అధికారులు పంపారు. పార్కులో ఆయుష్, పిరమిడ్ కేంద్రాలను కొన్ని ఏళ్ళ నుంచి నిర్వహిస్తున్నారు. అందులో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పూర్తి స్థాయిలో మంత్రి ఫరూక్‌కు వివరించకుండా కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరైన విషయాన్ని ఆయన దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకొని వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కార్పొరేషన్ నుంచి అనుమతి రావడంతో మున్సిపల్ అధికారులు 24 గంటల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. యోగా కేంద్రానికి మతం రంగును పులమడమే కాకుండా అక్రమ నిర్మాణాల ముద్రను వేశారు. 2013లో మరియు 2021లో అప్పటి మంత్రుల నిధుల నుంచి, మున్సిపల్ నిధుల నుంచి యోగా కేంద్రంలో సేవా కార్యక్రమాలకు తాత్కాలిక నిర్మాణాలను చేపట్టారు. ఇప్పుడు ఆ నిర్మాణాలు అక్రమమంటూ మున్సిపాలిటి రాగాన్ని అందుకుంది. యోగా నిర్వాహకుడు ఆనంద్ గురూజీతో మాట్లాడాలని స్టేషన్‌కు పిలిపించి అక్కడ కూర్చొపెట్టి పెద్ద సంఖ్యలో మున్సిపల్ అధికారులు యోగా కేంద్రానికి చేరుకొని నిర్మాణాలను తొలగించేందుకు పూనుకున్నారు. ఈ విషయం బయట పడటంతో యోగా సభ్యులతోపాటు ప్రముఖ ఆర్యవైశ్యులు అక్కడికి చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి యోగా కేంద్రానికి మతం రంగును పులమడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. మంత్రి ఫరూక్‌కు చెడ్డ పేరు తీసుకొని వచ్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని టీడీపీ కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ఆరోపించారు. గత కొద్ది నెలల నుంచి టీడీపీ విజయానికి కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను ఆయన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రానున్న మున్సిపల్ సమావే శంలో అన్ని విషయాలను బయట పెడతానని ప్రకటించారు. అదే సమయంలో ఆర్యవైశ్యుడు పబ్బతి వేణు అక్కడికి అప్పటికే చేరుకొని మంత్రితో మాట్లాడి విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. మంత్రి ఫరూక్, ఆనంద్ గురూజీ, శ్యామ్ సుందర్‌లాల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. తాత్కాలికంగా అక్రమ నిర్మాణాల తొలగింపును మున్సిపల్ అధికారులు విరించారు.

# శ్రామికుల ధృవతార నేల రాలింది

**– బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఆరిపోయింది...**

**– కైరుప్పుల మాజీ సర్పంచు మృతి పట్ల మండలంలో విషాదం**

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండలంలో సీపీఐ మండల పార్టీ దిగ్గజం కైరుప్పుల మాజీ సర్పంచు శరవన్న మృతితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాలిపోయింది. శుక్రవారం గ్రామ మాజీ సర్పంచు శరవన్న అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. తాను వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం, పీడిత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన ధృవతార నేల రాలిందని గ్రామ ప్రజలు కొనియాడారు.

**మాజీ సర్పంచు మృతి పట్ల సీపీఐ నాయకుల ప్రగాఢ సానుభూతి**



మృతి చెందిన సీపీఐ మాజీ సర్పంచు శరవన్న

మండలంలోని కైరుప్పుల మాజీ గ్రామ సర్పంచు బురమదొడ్డి కురువ శరవన్న ఆకస్మిక మృతి పట్ల సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమై శరవన్న సేవలను ఆయన కొనియాడారు. శరవన్న భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభీ రసూల్, నాగేంద్రయ్య, రాజాసాహెబ్, మండల కార్యదర్శి విరుపాక్షి, కారన్న, రాజశేఖర్ వీరేష్, రమేష్, గ్రామ పెద్దలు, ప్రజలు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**– నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి వైవి మురళీకృష్ణ**



ఎరువుల దుఖాణాలను తనిఖీ ఏస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వైవి మురళి కృష్ణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతుల అవసరాలను ఆసరగా చేసుకొని ఎరువుల, పురుగు మందుల దుఖాణ దారులు అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి వైవి మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎరువుల పురుగుల మందు దుఖాణాలను జిల్లా వ్యవసాయాధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సూచించిన మార్గదర్శకాలను దుకాణ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలన్నారు. అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు సులభంగా లెక్కించే విధంగా స్టాక్‌ను అమర్చాలని సూచించారు. అలాగే బిల్లు పుస్తకాలలో కొనుగోలు చేసిన ప్రతి రైతు నుంచి సంతకం తీసుకోవాలన్నారు. డీలర్లు స్టాక్ రిజిష్టర్‌లను ఎప్పటికప్పుడు టన్నులలో ఎక్కించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయించాలని చూస్తే సహించేది లేదని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ, టెక్నికల్ ఏఓ కళ్యాణ్, ఏఓ విష్ణువర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

# మద్యం షాపుల ఏర్పాటుపై మహిళలు ఆగ్రహం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త మద్యం విధానాన్ని ఏర్పాటు చేసిన దుకాణాలపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణంలో మండల బీజేపి మహిళానాయకురాలు శాంతి ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి గుడి, బడి ఉన్న చోట ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాసాలు, గుడులు, బడుల మద్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో మహిళలకు, ప్రజలకు, చిన్నారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటారన్నారు. అదేవిధంగా త్వరలోనే కార్తీకమాసం ప్రారంభం అవుతుందని, కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మహిళలు ఆలయానికి వస్తారని ఇలాంటి పరిస్థితులలో ఆలయం వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. అనంతరం స్థానిక వెల్దుర్తి పోలీసుస్టేషన్‌కు చేరుకొని మద్యం దుకాణాన్ని తొలగించాలని ఎస్సై అశోక్‌కు వినతిపత్రం సమర్పించారు.



మద్యం దుకాణం ముందు ఆందోళన చేస్తున్న మహిళలు

# గ్రామపంచాయతీ పరిపాలనపై ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు శిక్షణ

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ పరిపాలనపై ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం మొదటి రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ ఎంపీపీ తిప్పన్న హాజరయ్యారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సామాజిక సంక్షేమ పథకాలపై ఆర్జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2024 25 మేరకు గ్రామాలలో ఎన్నికైన ఉపసర్పంచ్ వార్డు నెంబర్లకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిందని ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ త్రాగునీటి సరాపర లేఅవుట్ బిల్డింగ్ ప్లాన్ నిబంధనలు గ్రామపంచాయతీ ఆస్తులు పంచాయతీలో దీపాల నిర్వహణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలకు అందుతున్న పథకాల అమలుపై మొదటి రోజు



నిర్వహించడం జరిగిందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సుబ్బరాయుడు రిసోర్స్ పర్సన్ మురళి జయ పరిమళ ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైం స్పాట్

# విద్యుత్ వైర్లు చోరీ చేసిన వ్యక్తులు అరెస్ట్ : ఎస్ఐ



**మిడుతూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అలగనూరు తలముడిపి గ్రామాలలో మోటార్ విద్యుత్ వైర్లు దాదాపుగా 33 మంది రైతుల పొలాల వద్ద మోటార్ వైర్లను చోరీ చేసినట్లు రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఓబులేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. రాత్రి సమయంలో ఆటోలతో వెళ్లి కేబుల్ వైర్లు సర్వీస్ వైర్లు పొలాల వద్ద దొంగలు విలువైన కేబుల్ వైర్లను కత్తిరించుకొనిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు ఆత్మకూరు డిఎస్పి, సిఐ సుబ్రహ్మణ్యంఆదేశాలతో దొంగతనం చేసిన వారిని పోలీస్ బృందంతో కలిసి వెలుగోడు మండలం రేగడ గూడూరుగ్రామంలో చోరీ చేసి వారు ఉన్నట్లు గుర్తించి వాళ్ళ అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరు రైతులుఇంట్లో ఉన్న సమయంలో చూసి ఆటో సహాయంతో ఆరుగురు వ్యక్తులు దొంగతనం చేసేవారు. దాదాపుగా ఒక లక్షల అరవై మూడు వేల రూపాయల విలువైన వైర్లు1020 మీటర్ల వైరు ,ఒక టన్ను కడ్డీ, రెండు ఆటోలు ఒక బైకును స్వాధీనం చేసుకొని రేగడ గూడూరుగ్రామానికి చెందిన విజయ్ కుమార్, 35 వినయ్ కుమార్ 39 కొమ్ము దిలీప్30 సిహెచ్ విజయ రాజు 29 వెంకటేశ్వర్లు, రవీంద్ర 34 వారందరూ కలిసి గతంలో దొంగతనాలకు పాల్పడే వారిని అందర్నీ అరెస్ట్ చేసి నందికొట్కూరు జడ్జి ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ ఓబులేసు తెలిపారు. ఈ కేసు దర్యాప్తునకు పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ ధనంజయ, కురుమయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని తెలుగుగంగ కాలువలో గత రెండు రోజుల క్రితం గల్లంతైన యువకుని మృతదేహం లక్ష్యమైనట్లు మహానంది ఎస్సై రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు మహానంది ఈశ్వర్ నగర్ కాలనీకి గౌతమ్ (19) అనే యువకుడు తెలుగుగంగ ప్రధాన కాలువ బర్రెల బ్రిడ్జి వద్ద నీటిలో ప్రమాదవశాత్తు పడి కొట్టుకుపోయాడని రెండు రోజుల తరువాత రుద్ర వరం సమీపంలో మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 47 లీటర్ల నాటుసారా పట్టివేత

**– నలుగురు అరెస్టు**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని బంగారుపేట, ధర్మపేటకు చెందిన నలుగురు వ్యక్తులు నాటుసారా విక్రయిస్తుండగా వారి వద్ద నుంచి 47లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు. శుక్రవారం బంగారుపేటలోని నీలిషికారి మంగ అనే మహిళ నుంచి 15లీటర్ల నాటుసారా, ధర్మపేట,ప్రకాష్‌నగర్‌కు చెందిన గణేష్, ఖాదర్‌బాష, యేసుల నుంచి 32లీటర్ల నాటుసారా, మట్కా చీటిలు, రూ.2,600ల నగదు స్వాధీనం చేసుకొని వారి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని స్మృతివనం సమీపంలో చోటు చేసుకుంది. అటవీ శాఖ అధికారుల వివరాల మేరకు మండలంలోని నల్లకాల్వ గ్రామ సమీపం అటవీ ప్రాంతంలో నిర్మించిన వైఎస్సార్ స్మృతివనం సమీపంలో దుప్పిపై కుక్కలు దాడి చేయడం జరిగిందన్నారు. తప్పించుకొనే ప్రయత్నంలో దుప్పి స్మృతివనం వద్ద ఉన్న టవర్ వద్దకు చేరుకున్నా కుక్కల దాడిలో తీవ్రంగా దుప్పికి గాయాలు కావడంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించి కణనం చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.



కుక్కల దాడిలో మృతి చెందిన దుప్పి

# కొలిమిగుండ్లలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు రీఫ్రెషర్ శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రసాద రెడ్డి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు రీఫ్రెషర్ శిక్షణ తరగతులను ఎంపీడీవో ప్రసాద రెడ్డి శుక్రవారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, బిల్డింగ్ అప్రూవల్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, గ్రామ పంచాయితీ ఆస్తుల సంరక్షణ, ఆక్రమణలు తొలగింపు, లేఔట్ నిబంధనలు, పారిశుధ్యం, ఆరోగ్యం, త్రాగునీరు, వీధి దీపాల అంశాలపై అవగాహన కల్పించారు.

## పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పల్లెలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లొద్ది పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ పుష్పమ్మ టిడిపి నాయకులు పరమేశ్వర్ రెడ్డి, మీది వేముల గ్రామంలో టిడిపి నాయకులు రామాంజనేయులు ఎన్ కొంతలపాడు లో టీడీపి నాయకులతో కలిసి గ్రామాలలో నిర్మించే సిసి రోడ్లనిర్మాణానికి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ పట్టిందని ఉపాధి హామీ నిధులతో గ్రామాలను కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి తీర్మానం చేసి అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి సుబ్బరాయుడు,ఏపీవోకుమార్ సాయినాథ్, పి ఆర్ ఏ ఈ సురేంద్రనాథ్ రెడ్డి, లొద్ది పల్లె టిడిపి నాయకులు పెద్దగిడ్డయ్య వెంకటరామిరెడ్డి నిరంజన్ రెడ్డి,నాగస్వామి, కరెన్న గౌడ్,పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, మీది వేముల విఆర్వో సుమన,గ్రామ టిడిపి నాయకులు బుగ్గ రాముడు మేడమ్ తిరుపాలు వెంకటేష్ సూర్యకాంతం రెడ్డి నడ్డి బీసన్న గారి రాజు రంగస్వామి గోవిందు లోక నాయుడు మేడం రాజు సచివాలయ సిబ్బంది ఎన్ కొంతలపాడు గ్రామంలో సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు శ్రీనివాసులు చంద్రశేఖరప్ప, మరియు గ్రామాల్లోని ప్రజలుకూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### – టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి



సీసీరోడ్లకు భూమి పూజ చేస్తున్న నాయకులు, అధికారులు

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి, ఎం.తాండ గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. రూ. 24లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు ఆయన భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, పోలే వీరేష్, శివప్ప, చిదానంద, తలారి హనుమంతు, తిమ్మప్ప, బంద్రాళ్ల నరసింహులు, జనసేన నాయకులు ఏసేబు, బాలరాజు, శంకర్ నాయక్, గణపతి నాయక్, సర్పంచు లక్ష్మీ, ఎంపిడిఓ శోభారాణి, పంచాయతీ రాజ్ ఎఈ మల్లయ్య, ఏపిఓ తిమ్మారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ వెంకటరమణ, ఈసి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వెంకటాపురం, చెరువుపల్లె, రామతీర్థం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామాలకు మండలస్థాయి నాయకులు చేరుకొని ఆయా గ్రామాలకు విడుదలైన నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

## రెండురోజుల శిక్షణ తరగతులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఉప సర్పంచులకు, వార్డుమెంబర్లుకు రెండు రోజుల శిక్షణను కర్నూలు ఎంపీపీ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణకార్యక్రమానికి జిల్లాపరిషత్ సీఈవో నాసరరెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో వనరులను ఉపయోగించుకొని సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని, తద్వారా గ్రామీనాభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామీణ పాలనపై రెండురోజుల శిక్షణను ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీడీవో రఘునాథ్, ఈవోఆర్డీ అనురాధ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రంగస్వామి, సీనియర్ అసిస్టెంట్ రామక్రిష్ణ, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

### పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను

## ఏర్పాటు చేయండి

- పాఠశాలకు సౌకర్యాలు కల్పించండి
- విక్టోరియా రీడింగ్ రూం సేవలను విస్తృతపరచండి
- కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గ్రంధాలయ సంస్థ ఇన్‌చార్జి లైబ్రేరీయన్‌ను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లో ఉన్న పింగళి సూరన స్మారక శాఖ గ్రంధాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు గ్రంధాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, డిమాండ్ మేరకు పుస్తకాలు తెప్పిస్తున్నారా లేదా అని ఇన్‌చార్జి లైబ్రేరియన్‌ను ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు జరిగిన వెంటనే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను తెప్పించి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంధాలయంలో కంప్యూటర్ సిస్టంలు కూడా తక్కువగా ఉన్నాయని ఆన్‌లైన్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి అవసరమయ్యే కంప్యూటర్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంధాలయ భవనం పాక్షికంగా దెబ్బతిందని, ఫ్లోరింగ్ కూడా మరమ్మతులు చేయాల్సి ఉందని పనులు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



పద్మావతినగర్‌లోని గ్రంధాలయంలోని పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్



విక్టోరియా రీడింగ్ రూంను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజకుమారి

**విక్టోరియా రీడింగ్ రూంను సందర్శించిన కలెక్టర్ :** ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న విక్టోరియా రీడింగ్ రూంను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు. విక్టోరియా రీడింగ్ రూం ఎప్పుడు స్థాపించారు. బైలాస్‌లో ఉన్న అంశాలు సంబంధిత వివరాలు అన్ని అందజేయాలని నంద్యాల ఆర్డీవో మల్లికార్జునరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. భవనానికి సంబంధించిన స్థలాల వల్ల ఎంత ఆదాయం వస్తుంది ఆడిట్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూం సేవలు మరింత విస్తృతపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, నంద్యాల అర్బన్ తహశిల్దార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## మండలంలో విజయవంతంగా పల్లే -పండుగ : ఎంపిడిఓ

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం చివరి రోజు భాగంగా మండలంలోని కడమలకాల్వ, వెంగళరెడ్డిపేట గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు.కడమల కాల్వ గ్రామంలో రూ 26.5 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు మద్దిగారి బలరాముడు,భూపాల్,పుష్పరాజ్ లతో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం వెంగళరెడ్డిపేట గ్రామంలో సర్పంచ్ పల్లె నాగమణి ,టిడిపి నాయకుడు వెంగళరెడ్డి పేట శ్రీను భూమిపూజ నిర్వహించారు. 7 లక్షల రూపాయలతో వెంగళరెడ్డి పేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు టిడిపి నాయకుడు శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగల్ పేట టిడిపి నాయకులు లక్ష్మి రెడ్డి,రామకృష్ణ ,తోట శ్రీను,హుస్సనయ్య, పిఆర్ ఏఈ వెంకట రాముడు, ఏపీఓ వసుధ ,పంచాయతీ కార్యదర్శి రామచంద్రుడు, వి ఆర్ ఓ వెంకటేశ్వర్లు,సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కడమలకాల్వ లో భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు

## రాజావర్ధన్‌రెడ్డి కృషి మరువలేనిది

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** క్రీడలు, విద్యాభివృద్ధికి రాజవర్ధన్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని తెలుగుదేశం పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి, డీఎస్పీ మహబూబ్‌బాష అన్నారు. నగర శివారులోని దిక్రేడో స్కూల్ పాఠశాలలో టీడీపీ యువనేత రాజవర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం చెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజవర్ధన్‌రెడ్డి భౌతికంగా లేకపోవడం బాధకరమన్నారు. ఒక మంచి మనసున్న మనిషి మనందరం కోల్పోయామన్నారు. విద్యాభివృద్ధికి ఆయన ఎన్నో సహకారాలు అందించారన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిక్రేడో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

### నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న వారిపై

## చర్యలు తీసుకోవాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే డబ్బుకు ఆశపడి నకిలీ కుల ధృవీకరణ, విద్యార్హత సర్టిఫికెట్లు జారీ చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బిటిఎఫ్ నాయకులు సతీష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆత్మకూరు శ్రీ సత్యవాణి విద్యా మందిర్ పాఠశాలలో 8వ తరగతిలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించినట్లు నకిలీ విద్యార్హత సర్టిఫికెట్‌తో నాగభాస్కర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థలో అటెండర్ ఉద్యోగం పొందినట్లు తెలిపారు. దీనిపై విచారణ అధికారి అనురాధ విచారణ చేసి నాగభాస్కర్, స్వర్ణలతల విద్యార్హత సర్టిఫికెట్లు నకిలీవి అని గత ఏడాది సెప్టెంబరు 30న నివేదిక అందజేశారని అన్నారు. నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లు అందజేసిన పాఠశాలల యాజమాన్యాలపై, డిప్యూటి డిఈఓ మహమ్మద్ బేగ్, నంద్యాల ఎంఈఓ బ్రహ్మం, ఆత్మకూరు ఎంఈఓ జానకీరామ్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సతీష్‌కుమార్ తెలిపారు.

## రీసర్వే తరువాత ఆన్లైన్లో మా పేర్లు కనిపించడం లేదు

### గ్రామసభ లో రైతుల మొర

**కోడుమూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అమడగుంట్ల గ్రామంలో శుక్రవారం గ్రామసభ జరిగింది. రీసర్వే తరువాత ఆన్లైన్ లో తమ పేర్లు తొలగించారని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆన్లైన్లో మా పేర్లను చేర్చాలని తహసీల్దార్ వెంకటేష్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఒక యల్పియమ్ వున్న వాటిని విభజించి రైతులకు ఎల్పియమ్ నెంబర్ లు ఇవ్వాలని రైతులకు తహసీల్దార్ ను కోరారు. రీసర్వే అనంతరం మా భూములను తక్కువగా ఆన్లైన్ లో చేర్చారని రైతులు అధికార్ల పై మండిపడ్డారు. గ్రామసభలో మొత్తం రైతులనుండి 45 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 3 రైతులు రీసర్వే తర్వాత ఆన్లైన్లో తమ పేర్లులేవని,11మంది రైతులు రీసర్వే తరువాత ఆన్లైన్ లో తమభూమి తక్కువగా చూపించారని,31 మంది రైతులు జాయింట్ యల్పియమ్ లని విభజించాలని రైతులు దరఖాస్తు చేసుకొన్నారని, గ్రామసభ లో మొత్తం 45 దరఖాస్తులు అందాయని తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తెలిపారు. గ్రామసభ లో సర్పంచ్ వరలక్ష్మి, ఉపసర్పంచ్ మోదీన్ భాష, ఆర్ఎస్డిటి కృష్ణమూర్తి, మండల సర్వేయర్ సునీల్, గ్రామ సర్వేయర్ వేణు లతోపాటు రైతులు గోపాల్ రెడ్డి, శివారెడ్డి, అల్లిపీరా మద్దయ్య, రవిప్రకాష్ రెడ్డి, షరీఫ్, చిన్న గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ గురు గిరి సిద్దేశ్వరస్వామికి
# భక్తి భావంతో పూజలు

★ ఘనంగా చండీ హోమం.. హాజరైన భక్తజనం


శ్రీ గురు గిరి సిద్దేశ్వరస్వామిని ప్రత్యేక అలంకరణ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** ఆరాధ్య దైవం..భక్తుల పాలిట కల్ప తరువు.. కోర్కేలను తీర్చే శ్రీ గురు గిరి సిద్దేశ్వరస్వామికి దేవాలయమలో గురువులు రుద్రారాధ్య శివచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి మహా రుద్రాభిషేక పూజలు భక్తిభావంతో నిర్వహించారు. కర్ణాటక తుమకూరు జిల్లా హందనకెరే గ్రామంలో ఉన్న శ్రీ క్షేత్రంలో పౌర్ణమి రోజున స్వామి వారి దేవాలయంలో విశేషంగా పూజలు, దేవాలయం ప్రాంగణంలో శిరిశికి చెందిన వేద పండితుల ద్వారా చండీ హోమం కార్యక్రమం భక్తిభావంతో జరిగింది. శాస్త్రోక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. స్వామి వారికి, అమ్మ వారికి విశేషంగా పూల ఆలకరించి పూజలు చేశారు. భక్తుల ద్వార మహామంగళహారతిని పట్టించారు.మహిళలు స్వామి వారి ప్రతిమను చేసి దేవాలయంలో పూజలు చేశారు. మొక్కుబడులు తీర్చుకన్నారు. భక్తులు స్వామి కృపాదారులైయ్యారు. స్వామికి తమ సమస్యలను చెప్పి గురువు ద్వార పరిష్కారం తెలుసుకున్నారు. కర్ణాటక ప్రాంతాల నుండి కాకుండ ఆంధ్రా ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.భక్తులతో శ్రీ క్షేత్రం సందడిగా మారింది.


మహా రుద్రాభిషేక పూజలు చేస్తున్న రుద్రారాధ్య గురువులు

### గ్రామాల అభివృద్ధి
# టీడీపీతోనే సాధ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఏపీ ఫైనాన్స్ అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కె.రామాంజనేయులు అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని చిన్నకొట్టాల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగశేషాచలరెడ్డి, ఈవోఆర్డీ నాగేష్, ఏఈపీఆర్ రవిమోహన్‌రెడ్డి, ఏపీవో మద్దిశ్వరమ్మ, పంచాయతీ కార్యదరి బిందుభార్గవి, వీఆర్‌వో రామక్రిష్ణ, గ్రామటీడీపీ నాయకులు లక్ష్మన్న, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, బోయ రాజు, సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, రమేష్, జనసేన నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న దృశ్యం

# రైతుల వినతులను పరిష్కరిస్తాం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రీ సర్వే పై రైతుల నుంచి వచ్చిన 53 వినతులను త్వరగా పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ నవ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామంలో తాసిల్దార్ విద్యాసాగర్ అధ్యక్షతన రీ సర్వే లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక రెవెన్యూ సదస్సులపై గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాయింట్ నవ్య హాజరై రైతుల సమస్యలపై అర్జీలను స్వీకరించారు . ఈ సందర్భంగా రైతులతో క్షుణ్ణంగా వివరాలు అడిగి వారి సమస్యలను విని వారి పరిధిలో ఉన్న వాటిని నెలరోజుల లోపు పరిష్కారం చూపెడతామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేర్ ముని కన్నన్, డిఐఓఎ సుబ్బారెడ్డి, డిఐఓఎ టాస్క్ ఫోర్స్ విజయ కుమారి,రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ షర్మిలారెడ్డి, మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం, గ్రామ సర్పంచ్ కృష్ణవేణమ్మ, వీఆర్వో జనార్దన్, విలేజ్ సర్వేర్లు, అగ్రికల్చర్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

### మధ్యాహ్న భోజన పథకం
# తనిఖీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలులోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలవెంకటశేషాద్రి, విద్యాశాఖ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్ పరిశీలించారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, అబ్దుల్‌కలామ్ మెమోరియల్ మున్సిపల్ పాఠశాల, టౌన్‌మోడల్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైనభోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తాం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ స్టేషన్‌లు, ఆయా విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది తాము ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ప్రధానంగా పరస్పర బదిలీలు, రిక్వెస్ట్ బదిలీలు, అనారోగ్య సమస్యల గురించి జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ వెంటనే పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.



తన సమస్యను జిల్లా ఎస్పీకి విన్నవించుకుంటున్న మహిళా కానిస్టేబుల్

# హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న నాయకులు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు క్రిష్ణమూర్తి, రవికాంత్‌ప్రసాద్ కోరారు. శుక్రవారం నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారంలోకి రాక ముందు కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా బెంచ్ ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే బెంచ్ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు కోరారు.

# నవంబర్ 11వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫీజుకు గడువు

**కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ 2025 మార్చి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి అపరాధ రూపం లేకుండా ఫీజ్ చెల్లించుటకు నవంబర్ 11న చివరి తేదీగా ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించినట్లు ఆర్‌ఐఓ కువైశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి నవంబర్ 11 వరకు చెల్లించ వచ్చన్నారు. రూ. 1000/- అపరాధ రుసుముతో నవంబర్ 12 నుంచి 20 నవంబర్ వరకు చెల్లించే అవకాశం ఉందన్నారు. ఆయా కాలేజీలో ప్రిన్సిపల్స్, విద్యార్థులకు తెలియజేయవలసిందిగా కోరారు.

# కాల్వబుగ్గ ఆలయ మాజీ ఈవో సస్పెండ్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ మాజీ ఈవో డి ఆర్ కె వి ప్రసాద్ ను దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం రోజు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారని కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి తెలిపారు.శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయం పేరుతో సొంత ఖాతా ఓపెన్ చేసి ఆలయమాన్యాల కు సంబంధించి అవకతవకలు లో ఇతను చేతివాటం ప్రదర్శించారని మొత్తంగా ఒక కోటి 30 లక్షల అవినీతిపై విచారణ జరిపి దీనికి సంబంధించి దేవాదాయశాఖ కమిషన్ నుండి సస్పెన్షన్ ఆర్డర్ లు వచ్చాయని తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** మూడవ శనివారం విద్యుత్ లైన్లు మరియు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా వెల్దుర్తి, కలుగొట్ల, రామళ్ళకోట గ్రామాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ రాఘవేంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంతో పాటు మండలంలోని ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు త్రీఫేస్ వ్యవసాయ విద్యుత్ అన్ని ఫీడర్లు ఉదయం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 1:00 గంట నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండనున్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కూరగాయల సాగు లాభదాయకం

### - 50 మంది రైతులకు ఘన జీవామృతం, బెల్లం, శనగ పిండి పంపిణీ


గిరిజన రైతులకు ఘనజీవామృతం, బెల్లం, శనగపిండిని పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రధాన పంటలతో పాటు కూరగాయాలు, ఆకుకూరలు 360 రోజులు పండించుకోవడం ద్వారా లాభసాటిగా ఉంటుందని ఆర్‌వైఎస్ఎస్ ఎస్సార్పి నరేంద్రగౌడు, ఆర్‌వి క్లస్టర్ కోఆర్డినేటర్ శివనాయక్‌లు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు, కొత్తపల్లి మండలంలోని 50 మంది గిరిజన రైతులకు ఘన జీవామృతం, శనగ పిండి, బెల్లం, పసుపు తెలుపు పల్లలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌వైఎస్ఎస్ ఎస్సార్పి నరేంద్ర గౌడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజులు కూరగాయలన ఏటిఎం పద్ధతితో ఏవిధంగా పండించుకోవాలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. ప్రధాన పంటలతో పాటు పండ్లమొక్కలను సాగు చేయడం ద్వారా ఆర్థిక ఎదుగుదల ఏవిధంగా ఉంటుందో ఏవిధంగా పండ్ల మొక్కలను పెంచాలో వివరించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటల పెంపకంపై అవగాహన కల్పించామన్నారు. పంటలను ఆశించే పురుగులు, వాటి నివారణకు కషాయం ఏవిధంగా తయారు చేసుకోవాలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గిరిజన రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ఆర్‌వైఎస్ఎస్, ఆర్‌ఎలు సేవలు అభినందనీయమని, సంస్థల సహకారంతో తాము ఆర్థికంగా బలపడ్డామని గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తు సంస్థల నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖో-ఖో క్రీడాభివృద్ధికి సహకరిస్తాం


మాట్లాడుతున్న న్యాయవాది జి.శ్రీధర్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఖో-ఖో జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలను ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శారీరక కదలికలకు ఖో-ఖో క్రీడ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారుల రాణింపుకు, పోటీల నిర్వహణకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. అనంతరం పోటీలకు వచ్చిన క్రీడాకారులకు పరిచయంచేసుకొని అభినందించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, ప్రభాకర్, ఖో-ఖో అసోసియేషన్ చైర్మన్ పుల్లల నాగిరెడ్డి, క్రీడా సంఘ ప్రతినిథులు ఖలీల్, సురేష్‌నాయుడు, శేషు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చక్రవర్తులపల్లె, డి. వనిపెంట,కొత్తపల్లె గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీక్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వలన పొలాలు జలమయమైన రైతులు మినిము, మొక్కజొన్న పంట పొలాలో నీరు నిలవకుండా మురుగు నీటి కాలువల ద్వారా నీటిని తొలగించాలన్నారు. మొక్కజొన్న కోసి ఆర బెట్టుకున్న రైతులు టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచుకోవాలన్నారు. తడిచిన మొక్కజొన్న ఉన్నచో సంబంధిత రైతు సేవా కేంద్రంలో వివరాలు తెలియజేయాలని వారి వివరాలు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. వర్షం తగ్గిన తరువాత పై పాటుగా 5% యూరియ మరియు ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రా./లీ నీటికి పిచికారి చేసుకోవలెను. వారం రోజుల తరువాత 1% పొటాష్ ఎరువులను



పంటలను పరిశీలిస్తున్న ఏఓ

పిచికారి చేసుకోవాలని కోరడమైనది. వేరికుళ్ళు, మొదలు కుళ్ళు రాకుండా హెక్సాకొనజోల్ 2గ్రా లేదా ప్రొపికొనజోల్ 1గ్రా./లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవలెను.ఆయన వెంట రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

# సోలార్ యాజమాన్యానికి ప్రభుత్వ భూములు అప్పగింత

**-మిడుతూరు తహాశీల్దార్ శ్రీనివాసులు వెల్లడి**

**-గ్రామస్తులకు న్యాయం చేయండి. ఏపీఐఐసీ మాజీ సెక్రెటరీ జగన్మోహన్ రెడ్డి**



తహాశీల్దార్ ను అడ్డగించిన గ్రామస్తులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పై పాలెం ,మాస పేట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను సోలార్ కంపెనీ గ్రీన్ కో సంస్థ ఏర్పాటు కొరకు ప్రభుత్వం కేటాయించింది. గతంలో కంపెనీ యాజమాన్యం భూములు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకోవడంతో కంపెనీ ప్రతినిధులు వెనక్కి తగ్గారు. అయితే నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మండలంలో సోలార్ కంపెనీకి కేటాయించిన ప్రభుత్వభూములను అప్పగించాలని మిడుతూరు తాహాసిల్దార్ కు ఆదేశించడంతో శుక్రవారం గ్రీన్ కో ప్రాజెక్ట్ యాజమాన్యంతో పరిపాలన గ్రామానికి రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు .గ్రామస్తులు ఆత్మహత్య చేసుకుంటామని మా గ్రామంలో ప్రాజెక్టు పడం వల్ల నష్టం వాటిల్తోందని స్థానిక తహసిల్దార్ ముందు వాపోయారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ 1,011సెంట్ల ప్రభుత్వభూమిని సోలార్ప్రైవేట్ కంపెనీకి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని.ఈ భూములను జిల్లా కలెక్టర్ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడంతో గ్రామానికి వచ్చామని రైతులకు తెలిపారు. భూములున్నరైతులుతో మాట్లాడుతూ తమకు న్యాయం చేసి ఆదుకోవాలని రైతులు తహాశీల్దార్ ను కోరారు. మా గ్రామ పంచాయతీ తీర్మానం చేసిన తర్వాతనే పనులు ప్రారంభించాలని గ్రీన్ కో యాజమాన్యాన్ని కోరారు. పైపాలెం గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి 1978లో సపరేట్ గ్రామపంచాయతీ ఏర్పడిందని, 2002లో ప్రభుత్వం నుంచి రెవెన్యూ గెజిట్ కూడా ఏర్పడిందని రెవెన్యూ మా గ్రామానికి సపరేట్గా ఉందని గ్రామస్తులు అన్నారు. గతంలో జిల్లా ఉన్నతాధికారులకు ,మా దగ్గర ఉండే ఆధారాలతో సోలార్ ప్రాజెక్టు వద్దని ఒక రిఫ్రెండం ఇచ్చామని దీనిపై దృష్టిలో ఉంచుకొని పనులు ఆపాలని తహసిల్దార్ కోరారు. గతంలో పనులు కూడా కలెక్టర్ ఆదేశాలు లేకుండానే పని ప్రారంభించారని పనులు ఎలా చేశారని గ్రీన్కో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మార్వో రైతుల ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ కు మరోసారినివేదిస్తాం అని తహాశీల్దార్ శ్రీనివాసులు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జహంగీర్ వీఆర్వో సంజీవ, సుంక రాజు, పైపాలెం గ్రామస్తులు రామలింగేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శివ మూర్తి మరియు గ్రీన్ గో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘరానా దొంగ అరెస్టు.. 23 బైక్‌లు స్వాధీనం

- **రహస్యంగా కొండల్లో దాచిన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు**
- **వివరాలు వెల్లడించిన ఆదోని డీఎస్పీ సోమన్న**
- **వన్ టౌన్ సీఐ శ్రీరామ్ ను అభినందించిన డీఎస్పీ**



వివరాలు వెల్లడిస్తున్న ఆదోని డీఎస్పీ సోమన్న, సీఐ శ్రీరామ్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** డబ్బు కోసం జల్సాలు, వ్యసనాలకు బానిసగా మారిన ఓదొంగ.. వేర్వేరు ప్రాంతాలలో దొంగలించబడిన 23 ద్విచక్ర వాహనాలను ఓ కొండ ప్రాంతంలో ఆకులు, చెట్ల కొమ్మలమధ్యన రహస్యంగా దాచేశాడు. ఇంకేముంది అదును చూసుకుని ఏదైనా ఒక గూడ్స్ వాహనం ద్వారా తను దొంగలించిన బైకులను కర్నూలుకు తరలించి ఎంచక్కా అమ్ముకుని తాను అక్కడి నుంచి చెక్కేయాలని చూశాడు. అయితే తాను ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచిందన్నట్లు ఆ దొంగకు ఓ సీఐ ఝలక్ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఘరానా దొంగను శుక్రవారం ఆదోని పోలీసులు అరెస్టు చేశారు. ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా బైక్ దొంగను పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ. 21 లక్షల 53 వేలు విలువచేసే బైక్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు దొంగను కటకటాల్లోకి నెట్టేసి ఊచలు లెక్క పెట్టించేశారు. ఈ వివరాలను స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదోని డీఎస్పీ సోమన్న వెల్లడించారు. నంద్యాలకు చెందిన మంగ పెద్ద రంగనాయకులు అలియాస్ కొమరం పులి అనే ముద్దాయిని ఆదోని పట్టణంలోని రాంజల రోడ్డులో వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడు దగ్గర నుంచి పలు ప్రాంతాలలో దొంగలించిన 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని ఇతనిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ఇతను పలు కేసులలో కూడా ముద్దాయిగా ఉన్నట్లు చెప్పారు. బైకులు పోగొట్టుకున్నవారు సరైన ధృవీకరణ పత్రాలను చూపించి తీసుకెళ్లాలని కోరారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న వన్ టౌన్ సీఐ శ్రీరామ్ ను అదేవిధంగా పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా డీఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సోమన్న హెచ్చరించారు. ఎస్సై రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. జెడిఏ

**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన ఆహార భద్రత మిషన్ పీఎం కిసాన్ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి కృష్ణ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జెడిఏ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతులకు అధికారుల పనితీరు ఉండాలని అన్నారు పంట నమోదు చిరు సంచులు,పొలంబడి, ఇండి గ్యాస్, వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో రైతుల్లోకి వెళ్లాలని ఆయన అన్నారు వ్యవసాయ అధికారులు ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉండి తగ్గు సూచనలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి,ఏవో కళ్యాణ్, ఏఈఓ మద్దిలేటి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రీసర్వే సమస్యలపై సమగ్ర విచారణ చేసి పరిష్కరిస్తాం




రైతుల నుండి వినతులు స్వీకరిస్తున్న తహాశీల్దార్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం లో జరిగిన భూ రీసర్వే అనేక సమస్యలకు దారి తీసింది.నేటి తెలుగుదేశం ప్రభుత్వం రీ సర్వే పై సమస్యలను పరిగణనలోకి తీసుకుని వాటి పరిష్కారంకు చర్యలు తీసుంది. అందులో భాగంగా నేడు ఆయా మండల రెవిన్యూ అధికారులతో నాటి రీ సర్వేపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం మండల పరిధిలోని సంగాల, పలుకుదొడ్డి గ్రామాల భూ రీసర్వే సమస్యలపై తహాశీల్దార్ వినతులను స్వీకరించారు. వాటిలో ఎల్పిఎం తేడాతో నాలుగు వినతులను, జాయింట్ ఎల్పి ఎం కు పదమూడు వినతులు, ఎక్టెన్షన్ వెరిఫికేషన్ వినతులు పద్నాలుగు, మిగులు భూమి వినతి ఏడు, న్యూ ఎంట్రీ సర్వే నెంబర్ సమస్యలకు ఒకటి చొప్పున వినతులను అందుకున్నారు. స్వీకరించిన వినతులను వీలైనంత త్వరగా సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తామని తహాశీల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఈనెల 20న నంద్యాల జిల్లా ర్యాపిడ్, బ్లిట్జ్ చదరంగం జట్టు ఎంపిక పోటీలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన క్రాంతి నగర్ నందు గల శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్ మరియు బ్లిడ్జ్ విభాగాలలో చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘంఅధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి తెలిపారు. ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నందు జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారన్నారు .ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవి కృష్ణ , జి.రామ సుబ్బారెడ్డి,శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత ఎస్. సుధాకర్ తెలియజేశారు ఇతర వివరాలకు ఫోన్ నంబర్లను 9010451585 సంప్రదించాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి శిక్షణలు దోహదం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిపాలనపై ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా తరగతులు పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఎంపిడిఓ మంజులవాణిల అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులరెండు రోజుల శిక్షణ తరగతులను జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా



ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

ఆమె మాట్లాడుతూ మండలం లోని 19 గ్రామపంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్‌లు, పంచాయతీ నుండి ఇద్దరు వార్డు సభ్యులకు శిక్షణను ఇస్తున్నామన్నారు.వారి విధులు, గ్రామాల అభివృద్ధి విధివిధానాలపై శిక్షణ ఇస్తామన్నారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్,పరిపాలన అధికారి రాజేంద్ర ప్రసాద్,సీనియర్ సహాయకులు బాలనరసింహులు,జూనియర్ సహాయకులు బషీర్ అహమ్మద్,పంచాయితీ కారదర్సులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి



**పాములపాడు,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని బానకచర్ల వేంపెంట గ్రామాలలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొని 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రహదారులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బండ్లమూరి చంద్రశేఖర్ ఆదిరెడ్డిలు మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి చెద్దుతాయని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పల్లె పండుగ వారోత్సవాలు ద్వారా శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, పిఆర్ఏ ఈరాఘవేంద్ర ప్రసాద్,ఏపీవో విమలమ్మ,గంటా మధు,రమణారెడ్డి, మోహన్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**పాములపాడు, మేజర్ న్యూస్ :**తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు. మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో రైతులను ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయ



న మాట్లాడుతూ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులవి కాకుండా వేరే వారివి పేర్లు నమోదు నమోదు అయ్యి పరిహారం జాబితాలో ఉన్నాయని ఆయన వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వర్షాల కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న సోయాబీన్ ఇతర పంటలను మార్కెడ్ ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలేశ్వర్ రెడ్డి శీలా రెడ్డి శివారెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### అంగన్‌వాడీ కేంద్రాలలో

# సౌకర్యాలను ఏర్పాటు చేయరా

- నిధులు ఉన్నా పనులు చేయరా
- కలెక్టర్ రాజకుమారి ఆగ్రహం



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 439 అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు నిధులు ఉన్నా పనులు ఎందుకు చేపట్టడం లేదని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు, సీడీపీఓలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 439 అంగన్‌వాడీ కేంద్రాలలో 231 మరుగుదొడ్ల, 425 తాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.1.55కోట్లను విడుదల చేసిందని నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. గత సమావేశంలో 15రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యాన్ని కేటాయించినప్పటికీ 25శాతం కూడా పూర్తి చేయకుండా పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడుతున్నాయని మెటీరియల్ తెప్పించుకుంటున్నామని, త్వరగా పూర్తి చేస్తామని రకరకాల కారణాలు చెప్పడం సరికాదన్నారు. డీఈలు బాధ్యతగా తీసుకుని అన్ని మండలాల ఏఈలతో పనులను చేయించాలన్నారు. సీసీ డ్రైన్ల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని కూడా పపూర్తి చేయలేకపోయారన్నారు. క్లస్టర్ సీడీపీఓలు, ఏఈలతో మాట్లాడి పనులు చేయించడానికి ఇబ్బందులు ఏమిటి అని ప్రశ్నించారు. 25అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల అవసరం లేదని చెబుతున్నారని వేరే అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సీడీపీఓలను ఆదేశించారు. 101 సాక్ష్యం అంగన్‌వాడీలకు రూ.10వేల పోషక విలువలకు, రూ.16వేల రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలకు, రూ.19,800లు అంగన్‌వాడీలలో మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాలలో సంబంధిత పనులు క్షేత్రస్థాయిలో అమలుకావాలని తాను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల పనులను ఆర్‌డబ్ల్యుఎస్ శాఖకు అప్పగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు.

### రెవెన్యూ సదస్సులో

# భూ రీసర్వే సమస్యలు పరిష్కరించుకోవాలి

- రైతులకు సూచించిన తహశీల్దార్ ఆంజనేయులు



తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రాలు అందజేస్తున్న పందిపాడు గ్రామ రైతులు

**కల్లూరు మేజర్ న్యూస్ :**గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ రీ సర్వే సమస్యలను పరిష్కరించుకోవాలని కల్లూరు మండల తాసిల్దార్ కే ఆంజనేయులు రైతులకు సూచించారు శుక్రవారం కల్లూరు మండలం పందిపాడు రెవెన్యూ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కే ఆంజనేయులు మాట్లాడుతూ గత ఏడాదిలో నిర్వహించిన భూ రీ సర్వే లో వచ్చిన అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రతి సమస్యకు ఒక దరఖాస్తు రూపొందించారని పూర్తి చేసిన దరఖాస్తు తో పాటు సమస్యకు సంబంధిత ఆధారాలను జతపరిస్తే పరిష్కారం వేగవంతం అవుతుందన్నారు బాధిత రైతులు అందించిన దరఖాస్తులను కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తామని తెలిపారు ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వడంతో పాటు అందరి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంత కష్టతరమైన సమస్య ఉన్న రైతులు అధికారులు కూర్చుని పరిష్కరించుకుంటే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు లేనిచో సమస్యలు ఉంటే బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వరని క్రయ విక్రయాలు జరిపేందుకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయని వివరించారు బ్రిటిష్ కాలం నాటి రెవెన్యూ చట్టాలు అమలులో ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో నిలువరించి ప్రస్తుతం రైతులకు ఉన్న ఆధారాలతో సమగ్ర పరిష్కారం చూపి నూతన చట్టాలు రూపొందించేందుకు వీలు అవుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు గ్రామ రైతులు శేఖర్ చౌదరి భీమేశ్వర రెడ్డి శ్రీనివాసులు పూలశంకర్ శేఖర్ యాదవ్ వీఆర్ఓ రంగనాథ్ ముర్తుజ వలి సర్వేయర్లు పుల్లయ్య సాయి తదితర అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో నేడు అన్నా క్యాంటీన్ ప్రారంభం



ప్రారంభానికి ముస్తాబైన అన్నా క్యాంటీన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అతి తక్కువ ధరకే పేదల కడుపులు నింపేందుకు ప్రభుత్వం చేపట్టిన అన్నా క్యాంటిన్ ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఉన్న అన్నా క్యాంటిన్ ను ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని కమీషనర్ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సజ్జల నీ నాటకాలు ఆపు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** గత ఐదేళ్లలో రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ఆజ్యం పోసిన సజ్జల రామక్రిష్ణారెడ్డి కొత్త నాటకానికి తెర లేపారని, సజ్జల నాటకాలు ఆపాలని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సజ్జల రామక్రిష్ణారెడ్డికి పోలీసుల నుంచి నోటీసు అందగానే కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాధనాన్ని దిగమింగడంలో వైసీపీ ప్రభుత్వం పీజీ పట్టా పొందిందన్నారు. ఇసుక మాఫియా, మందు మాఫియాలతో ఆ పార్టీ నాయకులు రూ.కోట్లు కూడబెట్టుకున్నారన్నారు. త్వరలో సజ్జల బండారం బయటపడుతుందన్నారు. ఆయనకు శిక్ష పడటం ఖాయమన్నారు.

### నాడు - నేడు పనులలో

# ఇంతా నిర్లక్ష్యమా!

- గడ్డలు కట్టి పనికి రాకుండా పోయినా 200 పైగా సిమెంట్ బస్తాలు
- గత ప్రభుత్వ తప్పిదమన్న సర్వ శిక్ష అభియాన్ డి.ఈ
- బయటికి పొక్కకుండా దాచిన ఇంజనీరింగ్ అసిస్టెంట్
- బండిఆత్మకూరు కస్తూరిబా పాఠశాలలో సంఘటన
- నష్టం ఎవరి నుండి రికవరీ చేస్తారు..?



వంట గదిలో దాచిన గడ్డలు కట్టిన సిమెంట్ బస్తాలు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 2 వందలకు పైగా సిమెంట్ బస్తాలు నిర్మాణాలకు వినియోగించక పనికిరాకుండా పోయాయి. ప్రభుత్వం నాడు – నేడు పనుల నిర్వహణ కోసం సమకూర్చిన సిమెంట్ బస్తాలను కింది స్థాయి అధికారులు సక్రమంగా వినియోగించకపోవడంతో నిర్లక్ష్యంగా ఉండటంతో ప్రభుత్వం ధనం పాఠశాల గదిలో మూలన పడింది. వివరాల్లోకెళ్తే గత వైసిపి ప్రభుత్వం లో పాఠశాల అభివృద్ధి పేరుతో చేపట్టిన నాడు నేడు పథకం ద్వారా బండి ఆత్మకూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చారు. భవన నిర్మాణాలను చేపట్టడానికి ప్రభుత్వం సిమెంట్ బస్తాలతో పాటు నిర్మాణానికి అవసరమైన సామగ్రిని కల్పించారు. ప్రభుత్వ సొమ్మును జాగ్రత్తగా కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి 200 కు పైగా సిమెంట్ బస్తాలు గడ్డ కట్టి పడైపోయాయి. దాదాపు రూ.లక్షకు పైగా ప్రజా ధనం వృథాగా కస్తూరిబా బాలికల పాఠశాలలో వంట గదిలో దర్శన మిస్తుంది. విషయం బయటకు రాకుండా బండి ఆత్మకూరు-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ జాగ్రత్త పడ్డాడు. నాడు నేడు పనులలో ఉపయోగించాల్సిన సిమెంట్ బస్తాలను అధికారులు గుర్తించలేక పోయారా? తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారా? అని అనుమానాలు తలెత్తుతున్నాయి.ఏదైనా ప్రభుత్వ పథకంలో అన్నారునికి లబ్ది జరిగితే విచారణ చేపట్టి రికవరీ చేసే అధికారులు, లక్ష రూపాయలుపైగా ప్రజాధనాన్ని వృథా చేసిన అధికారుల నుండి రికవరీ చేస్తారా అని ప్రజలు ఉన్నతాధికారులకు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఈ విషయంపై సర్వ శిక్ష అభియాన్ డి.ఈ.ని వివరణ కోరగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని,సరియైన సమయానికి సామాగ్రి ఇవ్వనందు కే గడ్డలు కట్టయాని పొంతన లేని సమాధానాలు చెప్పి దాటవేశారు. ప్రభుత్వ ప్రజాధనంపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



బండి ఆత్మకూరు కస్తూరి బా బాలిక పాఠశాల

# శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాం

- జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి, తుగ్గలి పోలీసుస్టేషన్లను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్లలో నమోదైనా కేసుల్లో పెండింగ్, కేసులు వాటి పరిస్థితులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తుపై పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సీఐలు ప్రసాద్, గుణశేఖర్‌బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్, తుగ్గలి ఎస్ఐ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

# స్టేట్ వాలీబాల్‌కు ఎంపికైన పాతపేట స్కూల్ విద్యార్థి



విద్యార్థి జశ్వంత్‌తో వ్యాయామ ఉపాధ్యాయినీలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** 18వ తేది శుక్రవారం కర్నూలు నగరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో జశ్వంత్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయినీలు లక్ష్మీ ప్రభావతి, హుసేన్‌భానులను మరియు విద్యార్థి జశ్వంత్‌ను హెచ్ఎం పద్మావతమ్మతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.